తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
02 ఏప్రిల్ 2024
పేజీలు : 08

# భూ కబ్జాదారుల కబంధహస్తాల్లో ప్రభుత్వ భూములు..

- కనుమరుగవుతున్న చెరువులు
- పాయపూరు పెద్ద చెరువులో 40 ఎకరాలకు పాస్ పుస్తకాలు
- రైతుల ఫిర్యాదుతో స్పందించిన జిల్లా అధికారులు
- ఆక్రమిత భూముల పరిశీలన
- చెరువు పూర్తి విస్తీర్ణం సర్వే





**ఖమ్మం/కల్లూరు ఏప్రిల్ 01 (జనంసాక్షి):**
కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు, చెరువులు కుంటలు సైతం అధికారులు రాజకీయ నాయకుల అండదండలతో భూ కబ్జాదారుల కబంధహస్తాలలో చిక్కుకోవడంతో మండలంలోని పలు ప్రాంతాలలోని చెరువులోతట్టు శిఖం భూములు ఆక్రమణకు గురయినాయి. రైతులకు సాగునీరు ప్రజలకు త్రాగునీటి నిల్వలతో జలకలతో కళకళలాడవలసిన చెరువులు కాస్త ఆక్రమణకు గురై లోతట్టువిస్తీర్ణం తగ్గిపోయి కనుమరుగవుతున్న సంఘటనలు మండలంలో జరుగుతున్నాయి. కల్లూరు మండల పరిధిలో పాయపూర్ గ్రామంలో ఉన్న పెద్ద చెరువు(ఊర చెరువు) ఆయకట్టు సుమారు 400 ఎకరాలు కాగా, చెరువులో తట్టు సుమారు 107 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది. చెరువు లోతట్టు సర్వేనెంబర్ 242 లో సుమారు 40.07 ఎకరాలకు కొంతమంది వ్యక్తులు గత అధికార ప్రభుత్వం హయాంలో, రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల అండదండలతో తప్పుడు ధృవపత్రాలు సృష్టించి పాసుబుక్కులు పొందారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తులు ఊటుకూరు వెంకట రామ ప్రసాద్ ఖాతా నెంబర్ 117 సర్వేనెంబర్ 242 / లూ 5.0100 ఎకరాలు, వడ్డాణపు కళ్యాణి ఖాతా నెంబర్ 60292. సర్వే నంబర్ 242/అ/1.లో. 1.0950 ఎకరాలు, వడ్డాణపు రజిత ఖాతా నెంబర్ 60291. సర్వే నంబర్242/అ/2లో 1.0950 వడ్డాణపు రమణమూర్తి ఖాతా నెంబర్ 44 సర్వే నంబర్ 242/ఆ 2.1900 ఎకరాలు , ఊటుకూరు దుర్గాప్రసాద్ శర్మ, ఖాతా నెంబర్118 లో. సర్వే నంబర్ 242/ఎ. 5.01 ఎకరాలు, ఊటుకూరు చంద్రశేఖర్ శర్మ ఖాతా నెంబర్ 119 సర్వే నెంబర్ 242 /ఏ. 5.01 ఎకరాలు, ఉబ్బన జ్యోతి ఖాతా నెంబర్ 1023 సర్వేనెంబర్ మిగతా 2లో..

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**ధాన్యం కొనుగోలు, పాఠశాలల మౌళిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**



2లో..

# తొమ్మిది సంవత్సరాలలో మీరు చేసిన విధ్వంసం మా మంత్రులు పునర్నిర్మాణం చేస్తున్నారు



**నల్గొండటౌన్, ఏప్రిల్ 01(జనంసాక్షి)**
నల్గొండ పట్టణంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మరియు డీసీసీ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ మాట్లాడుతూ మాజి ఏమైల్యే గదరి కిషోర్ స్థితి గతి అందరికి తెలుసు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చాక మీ ఆస్తులు పెంచుకున్నారు.నయీమ్ గ్యాంగ్ తో కలిసి మీరు చేసిన దొంగ నోట్ల వ్యాపారం చేసింది అందరికి తెలుసు. చదువుకునే రోజుల్లో మీరు ఎంత జులాయి రోడ్డు రోమియో వాడివో నల్గొండ ప్రజలకి మొత్తం తెలుసు,కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలతో తెలంగాణ లో దూసుకు పోతుంది. చదువుకున్న వ్యక్తి గాదరి కిషోర్ కొంచం వినయంగా ప్రవర్తించాలి. మీరు మాట్లాడే బాషా మార్చుకోకుంటే తగిన బుద్ధి చెప్తాము. అనంతరం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ తనయుడు కెటీఆర్ మాజి మంత్రి జగదీశ్ రెడ్డి పొలం బాట చేస్తూ దొంగ నాటకాలు ఆడుతున్నారు. మిగతా 2లో..

# ఎన్నికల విధులు బాధ్యతలు పారదర్శకంగా ఉండాలి..

**జిల్లాలో మొదటి రోజు శిక్షణకు 1188 మంది హాజరు**

**హాజరు కాని సిబ్బంది రెండో రోజు శిక్షణలో తప్పక పాల్గొనాలి**

**-జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జిల్లాలో ఎన్నికల విధులు, బాధ్యతలను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూచించారు.సోమవారం సూర్యాపేట సెగ్మెంట్ సంబంధించిన పిఓ, ఏపిఓలకు జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ లో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో పాల్గొని మాట్లాడారు.సిబ్బంది విధులు, బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈవిఎం యంత్రాల పనితీరుపై సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో పిఓ, ఏపిఓ లకు ఎన్నికల రోజున నిర్వహించే



ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం మోటమర్రి గ్రామానికి చెందిన మోదుగు సాహిత్య నవోదయలో సీటు పొందినందుకు జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ అభినందించారు.



# భూ కబ్జాదారుల కబంధహస్తాల్లో ప్రభుత్వ భూములు

242/ఐ/అ/1. 4.000 ఎకరాలు, దేవరపల్లి సక్కుబాయి ఖాతా నెంబర్ 1036. సర్వే నెంబర్ 242/ రు /1. లో 1.23ఎకరాలు, ఊటుకూరు మధుసూదనరావు ఖాతా నెంబర్ 153 సర్వే నంబర్ 242/రూ 6.30ఎకరాలు, సున్నం రమాదేవి ఖాతా నెంబర్ 477. సర్వే నెంబర్ 242/లు/అ/1. లో. 6.31 ఎకరాలు. తదితరులు పాయపూరు పెద్ద చెరువులో తట్టులోని భూములకు అక్రమ పద్ధతులలో ధరణిలో పట్టాదారు పాస్ బుక్కులు పొందినట్లు ప్రజలు, ఆయకట్టు రైతులు వాపోతున్నారు. చెఱువు లు అన్యాక్రాంతమైపోతున్న అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. భూములు ఆక్రమణకు గురికాకుండా అడ్డుకట్ట వేయవలసిన అధికారులు అక్రమార్కులు ఇచ్చే తాయిలాలుకు ఆశపడి చెరువులోని లోతట్టు భూములను ఆక్రమణదారులకు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాయపూరు పెద్ద చెరువు లోతట్టు భూముల ఆక్రమణ పై విచారణ జరిపి ఆక్రమాదారులపై చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోలేటి శ్రీను, గజ్జల కృష్ణయ్య, ధారావత రామకృష్ణ ,రాంబాబు నుంసా వత్ నాగులు, తదితరులు ఇటీవల కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి దృష్టికి సమస్యను తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.లోతట్టు 107 ఎకరాలు కాగా వివిధ గ్రామాలకు చెందిన రాజకీయ పలుకుబడి కలిగిన కొందరు వ్యక్తులు, అదేవిధంగా గతంలో రెవెన్యూ డిపార్ట్మెంట్లో విఆర్ఓ గా విధులు నిర్వహించిన ఓ వ్యక్తి, గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అధికార పార్టీ ప్రింట్ మీడియా పత్రికా విలేకరిగా మండలంలో పనిచేస్తున్న వ్యక్తి, తదితరులు పదిమంది వ్యక్తులు వారి యొక్క కుటుంబ సభ్యుల పేరు మీద చెరువు లోతట్టు భూములు సుమారు 40 ఎకరాలకు పైగా ఆక్రమించి పట్టాదారు పాస్ పుస్తకాలు పొందటంతో పాటు బ్యాంకుల్లో లక్షలాది రూపాయలు రుణాలు , రైతుబంధు తో పాటు, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో భాగంగా రుణమాఫీ పొందారని ,ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. ఆక్రమణదారులు తమ స్వాధీనంలో ఉన్న భూములకు మట్టితోలుతూ ఎత్తయిన మెరక ప్రాంతంగా తయారు చేస్తూ చెరువు లోతట్టును అస్తవ్యస్తంగా తయారు చేశారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెరువులోనికి వర్షపు నీరు సక్రమంగా రాకపోవడం, చెరువు విస్తీర్ణం తగ్గిపోవడం, నీటి నిల్వలు సామర్థ్యం సక్రమంగా లేకపోవడం వలన ఆయకట్టు పరిధిలోని 400 ఎకరాలకు సక్రమంగా సాగునీరు అందని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాయపూరు పెద్ద చెరువు లోతట్టు భూముల ఆక్రమణలపై జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జల వనరుల శాఖ డి ఈ రత్నాకర్, రెవిన్యూ అధికారులు ఆర్ఐ స్టాలిన్, సర్వేర్ అశోక్ పలువురు సిబ్బంది, ఆయకట్టు రైతులతో కలిసి పాయపూరు పెద్ద చెరువును సందర్శించారు. చెరువు మొత్తం లోతట్టు విస్తీర్ణాన్ని, ఆక్రమణదారులు ఆక్రమించుకున్న భూములను, చెరువు లోతట్టులో అస్తవ్యస్తంగా తయారైన ప్రాంతాన్ని పరిశీలించారు. ఇదే తరుణంలో చెరువులో తట్టు విస్తీర్ణాన్ని సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించారు. సర్వే నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మరోసారి పూర్తిస్థాయిలో జాయింట్ సర్వే నిర్వహించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని, ఆక్రమిత భూములను ప్రభుత్వం పరంగా స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.



## త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం...

అనంతగిరి, జనంసాక్షి:
అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని మూడవవార్డులో త్రాగునీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామానికి చెందిన రెడ్డబోయిన నీరేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం జనం సాక్షి తో వారి సమస్యను పేర్కొన్నారు. గడచిన వారం నుండి నీరు రావడంలేదని, అదేవిధంగా ఇండ్ల లో పేరుకుపోయిన చెత్తను కూడా తీసుకు వెళ్ళటం లేదని ఇదే విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## తొమ్మిది సంవత్సరాలలో మీరు చేసిన విధ్వంసం మా మంత్రులు పునర్నిర్మాణం చేస్తున్నారు

వారు చేసే దొంగ ఆరోపణలని ప్రజలు ఎండ గట్టాలి.పొలం బాట పేరు మీద కెసిఆర్ అవకులు చవాకులు పేలుతున్నాడు.కాంగ్రెస్ నాయకులని వేటాడాలని అంటున్నాడు..అయ్యా కెసిఆర్ నీ కూతురుని ఈడి వెంటాడుతుంది,నీ కొడుకుని ఫోన్ ట్యాపింగ్ కేసు వెంటాడుతుంది ముందు అవి చూసుకో,జగదీశ్ రెడ్డి మంత్రి గా ఉండి ఒక్క ఎకరకి కూడా నీళ్లు ఇవ్వలేదు.ఎస్ ఎల్ బీసీ సొరంగం, డిండి, చర్లగూడెం, పిల్లయిపల్లి, ప్రాజెక్టు ల సంగతి ఏంటి.నల్లగొండ జిల్లాని మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ

ఏదైనా ఇబ్బంది వస్తే ప్రజలకి ధైర్యం చెప్పాలి ప్రభుత్వానికి నిర్మాణత్మకమైన సలహాలు ఇవ్వాలి.తెలంగాణ ఉద్యమ సమయంలో ఎలాంటి సెంటిమెంట్ ఉపయోగించావో అదే ఇక్కడ మళ్ళీ చేస్తున్నావ్.ఇలాంటి దొంగ మాటలు చెప్పే కెసిఆర్ నీ స్థాయికి తగదు.మంత్రిగా పనిచేసిన జగదీశ్ రెడ్డి జిల్లా కి ఏమి చేసాడో శ్వేతా పత్రం విడుదల చేయాలి.స్వలాభం కోసం పిల్లాయిపల్లి కాల్వ పనులు ఆపేసారు.జిల్లాకి తీరని అన్యాయం చేసింది జగదీశ్ రెడ్డి,

ఒక్క గురుకుల పాఠశాలకి అయినా సొంత బిల్డింగ్ కట్టావా జగదీశ్ రెడ్డి,విద్య వైద్యం మొత్తం నాశనం చేసారు.ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదు రేషన్ కార్డు ఇవ్వలేదు ఒక్క ఇల్లు ఇవ్వలేదు.మేము మాట్లాడితే మీరు తలకాయ ఎక్కడ పెట్టుకుంటారో తెలియదు.9 ఏళ్లలో మీరు చేసిన విధ్వంసం మా మంత్రులు పునర్నిర్మాణం చేస్తున్నారు.కృష్ణ రివర బోర్డు మీద మీటింగ్ పెట్టావు 9 సంవత్సరాలనుండి ముఖ్యమంత్రి గా ఉండి నువ్వు ఏమి చేసావ్.

మనకి రావలిసిన నీటి వాటా కోసం నువ్వు ఎక్కడ కొట్లాడావో శ్వేతా పత్రం విడుదల చేయాలి.

అధికారంలో ఉండి ప్రజలని రైతులని ఆగం చేసి ఇప్పుడు దొంగ యాత్రలు చేస్తున్నావ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,నార్కెట్పల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉషయ్య, ఎల్లారెడ్డి గూడెం ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 01 (జనం సాక్షి)

రానున్న రెండు నెలల పాటు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల మౌళిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగునీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీరథ ద్వారా అందుబాటులో ఉన్న వ్యవస్థను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆమె అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో, గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. మిషన్ భగీరథ వ్యవస్థ, స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామస్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు. అత్యవసర పరిస్థితులలో స్థానికంగా ఉన్న వ్యవసాయ మోటార్లను వినియోగించుకోవాలని సిఎస్ అధికారులకు సూచించారు. పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి, వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గి పోతున్నాయని, పట్టణాలు, నగరాలు, గ్రామీణ ప్రాంతాలలో సైతం ట్యాంకర్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే సకాలంలో సరఫరా చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ లో తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. రాబోయే 4 రోజుల్లో 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2203/- , సాధారణ రకం ధాన్యానికి 2183/- మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు ఏర్పాట్లు చేయాలని సిఎస్ అన్నారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సి.ఎం.ఆర్, రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి,
ఇరిగేషన్ సి.ఇ. విద్యాసాగర్, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సి. ఇ.ఓ. వినోద్, ఎస్.ఇ.పి.ఆర్. చంద్రమౌళిశ్వరరావు, మిషనభగీరధ ఎస్ఇ సాధాశివ కుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల, జిల్లా పౌర సర్పరాల అధికారి చందన్ కుమార్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లయ్స్ శ్రీలత, జిల్లా సహకార శాఖ అధికారి మురళీధర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ మాలతీ, జిల్లా విద్యా శాఖధికారి సోమశేఖర శర్మ, తదితర జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు బాధ్యతలు పారదర్శకంగా ఉండాలి..

విదివిధానాలపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేటలో పాల్గొన్నారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పిఓ, ఏపిఓలు పోలింగ్ కేంద్రాల్లో సమర్ధవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించారు.జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా పారదర్శకంగా జరిగేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసీడింగ్ అధికారులు, సహాయ ప్రిసీడింగ్ అధికారులు చేయాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు.ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. పిఓ, ఏపిఓలు ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ , వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పనితీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లో 1416 మంది పిఓ, ఏపిఓ లకు గాను మొదటి రోజు 1188 మంది హాజరు అయ్యారని, మొదటి రోజు హాజరు కానీ 228 మంది సిబ్బంది రెండో రోజు శిక్షణా కార్యక్రమాల్లో తప్పక పాల్గొనాలని లేని యెడల చర్యలు తీసుకోబడునని సూచించారు. జిల్లాలో పోలింగ్ కు ముందస్తుగా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని, ఓటర్ సహాయ కేంద్రాల ద్వారా త్వరితగతిన ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉపయోగపడుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, డిఏఓ జి.శ్రీధర్ రెడ్డి ,ఎన్నిక సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ



మేళ్లచెరువు మండలం( జనంసాక్షి)
మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీనగర్ కాలనీ నందు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజన్ స్వామి వారి మంగళాశాసనములతోశ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 26 వ బ్రహ్మోత్సవములలో భాగముగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవము శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారు మరియు అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి స్వీయ పర్యవేక్షణలో కన్నుల పండుగ గా జరిగింది.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణం మరియు స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమాల ద్వారా భక్తులకు దైవ చింతన పెరుగుతుంది అని అలాగేఈ శుభ కృత నామ సంవత్సరము లో అయోధ్య లో శ్రీ రామ మందిరం పునః నిర్మాణం ద్వారా శుభమైన సంవత్సరముగా అభివర్ణించారు.నిత్య భాగవత ఆరాధన వలన ప్రతి మనిషి శాంతమైన జీవితమును పొందుతారు అని తద్వారా లోకం అంతా ఆనంద మయం అవుతుంది అన్నారు.ఈ సందర్భంగా శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ క్యాలెండర్ ఆయన ఆవిష్కరించి భక్తులకు మంగళా శాసనములు అందచేశారు.ఈ కార్యక్రమము లలోమై హోమ్ ఇండస్ట్రీస్ గ్రూప్ చైర్మన్ దంపతులు జూపల్లి రామేశ్వర్ రావు, శ్రీ కుమారి, జూపల్లి వినోద్ రావు, భార్గవి దంపతులు, జూపల్లి రంజిత్ రావు - రంజిత దంపతులు,జూపల్లి శ్యాము రావు,సంస్థ ప్రతినిధులు మునగాల రామ్మోహన్ రావు, అరుణ దంపతులు, యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, అనురాధ దంపతులు, హెచ్.ఆర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ నారాయణ, తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ బి. రాజ గోపాల్ దంపతులు, శ్రీమతి శ్రీదేవి, డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ నల్గొండ, శ్రీమతి హిమబిందు, ఇన్ స్పెక్టర్ అఫ్ బాయిలర్స్ హైదరాబాద్,పరిసర గ్రామ ప్రజా ప్రతి నిధులు, భక్తులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్



కొండమల్లేపల్లి ఏప్రిల్ 1 జనంసాక్షి :
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో పెండ్లి పాకల, చిన్న అడిశర్లపల్లి గ్రామాలలో సోమవారం నాడు రైతుసేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఓ ఎస్.వెంకన్న తో కలిసి డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులు ధాన్యం అమ్మడానికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని సూచించారు గతంలో కంటే ప్రస్తుతం మంచి గిట్టుబాటు ధరను కల్పిస్తామని అన్నారు రైతులు సంయమనం పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని కోరారు రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రతి గింజను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు ఏ గ్రేడ్ ధర 2203, బి గ్రేడ్ ధర 2183 ఉందన్నారు రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే పేరు నమోదు చేసుకోవాలని, తేమ17 శాతము ఉండే విధంగా చూసుకోవాలని ధాన్యమును ఆరబెట్టుకుని తీసుకురావాలన్నారు భూమి పుస్తకము, ఆధార్ కార్డు, బ్యాంకు పుస్తకము, జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తేవలెను అని కొనుగోలు చేసిన ధాన్యము ఎగుమతి అయ్యేవరకు రైతులదే పూర్తి బాధ్యత ఉంటుందన్నారు టర్పాలిన్ లు ఇచ్చే బాధ్యత కొనుగోలు కేంద్రాలకు లేదని రైతుల యొక్క ఆధార్ కార్డులకు ఫోన్ నంబర్ కు లింక్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దగ్గర వరి పంట నమోదు చేసుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్యాంసుందర్ రెడ్డి, కార్యదర్శి పల్లా తిరుపతిరెడ్డి, సిబ్బంది కె.పాపిరెడ్డి, నరేష్, లక్ష్మణ్, హరి, అంజి, రైతులు ఏరుకొండ రాము, మధు నాయక్, హర్యా నాయక్ నారాయణ, మరియు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రతిష్టా విగ్రహమూర్తుల ఊరేగింపు

నేరేడుచర్ల( జనంసాక్షి)
నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం లో ప్రతిష్టించే విగ్రహ మూర్తులను సోమవారం అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.ఈనెల 19, 20, 21 తేదీలలో విగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.కలియుగ ప్రత్యక్ష దైవం తిరుపతి పట్టణంలో కృష్ణశిలలతో అత్యంత ఆకర్షణీయంగా మలిచిన కోదండ శ్రీ రాముడు,సీతాదేవి,లక్ష్మణ, ఆంజనేయ,జయ విజయ విగ్రహాలు ఆదివారం రాత్రి పట్టణానికి చేరాయి.స్థానిక శ్రీవాణి పాఠశాల ఆవరణ నుండి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై విగ్రహమూర్తులను మేళ తాళాలతో జాతీయ రహదారి గుండా ఊరేగింపు చేశారు,ఆలయ కమిటీ సభ్యులు పట్టణ పుర ప్రముఖులు,కొనతం సత్యనారాయణ రెడ్డి, రాచకొండ రామన్న,కొనతం సీతారాంరెడ్డి, కొనతం చిన్న వెంకటరెడ్డి,నాగండ్ల శ్రీధర్,రమణారావు,కొనతం కృష్ణారెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి,మెట్టు వేణుగోపాల్ రెడ్డి బాల వెంకటేశ్వర్లు,ధూళిపాల ధనుంజయ నాయుడు,సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, ఇంజమూరి రాములు,కొత్త లక్ష్మణ్,నాగిరెడ్డి, ప్రజలు మహిళలు పాఠశాల విద్యార్థులు శోభాయాత్ర లో పాల్గొన్నారు.



# పూలే అంబేడ్కర్ జన జాతర సందర్భంగా రక్తదాన శిబిరం

### పాలడుగు నాగార్జున కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

నల్గొండటౌన్, ఏప్రిల్ 01(జనంసాక్షి)
ఏప్రిల్ మాసం మహనీయుల మాసంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కార్యక్రమాలు నిర్వహిస్తుందని పూలే అంబేద్కర్ జన జాతర సందర్భంగా నల్లగొండ అంబేద్కర్ భవనంలో ఏప్రిల్ 13న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. ఈరోజు దొడ్డి కొమరయ్య భవనంలో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాలు జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో మండలాలు నియోజకవర్గ కేంద్రాల్లో ఘనంగా శ్రద్ధాంజలి ఘటించనున్నట్లు నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శ లను నేటి యువతకు అందించాల్సినటువంటి బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. దళితుల సంక్షేమం కొరకు కృషి చేస్తూనే దళితులపై జరుగుతున్న దాడులు అఘాయిత్యాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కెవిపిఎస్ పోరాడుతుందని తెలిపారు. పాలకులు మారిన ప్రభుత్వాలు మారినా దళితుల సంక్షేమం జీరో అన్నారు.నేటికి సంక్షేమ హాస్టల్స్ కి బిల్లులు చెల్లించలేదని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ అందడం లేదని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించే స్థితి అసలే లేదని పేరుకే దళితుల సంక్షేమాన్ని కట్టుబడి ఉన్నామని ఊకదంపుడు ఉపన్యాసాలు మానుకోవాలని సంక్షేమ పథకాలు గ్రీన్ ఛానల్ ద్వారా అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో దాడులు దౌర్జన్యాలకు గురైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైన బాధితులకు కూడా కనీసం పరిహారం అందించడం లేదంటే పాలకుల చిత్తశుద్ధి ఏమిటో చూడాలని అన్నారు. దేశంలో మత ఉన్మాదం పెరిగిపోతుందని భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్లే పరిస్థితులు దాపరి%శీ%వాయని రిజర్వేషన్లు తొలగించే కుట్రలు జరుగుతున్నాయని ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి మొదలుకొని ఉపముఖ్యమంత్రి వరకు అవమానాలు ఎదురై ఆత్మగౌరవం దెబ్బతింటుందని అన్నారు. దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తగు గుణపాఠం చెప్పాలని లౌకిక పార్టీలను గెలిపించాలని కెవిపిఎస్ సంఘం తీర్మానించిందని తెలిపారు. రక్తదాన శిబిరం ప్రారంభకులు డాక్టర్ ధరనీధర్ ప్రముఖ కార్డియో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్రం దళితుల స్థితిగతులు పైన సెమినారు నిర్వహిస్తున్నట్లు దీనికి ముఖ్యఅతిథిగా అంబటి నాగన్న హాజరవుతారని తెలిపారు. పెద్ద ఎత్తున దళిత గిరిజన మైనారిటీ బలహీనవర్గాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గాదె నరసింహ, బొల్లు రవీందర్ కుమార్ కోడి రెక్క మల్లయ్య,ఒంటెపాక కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు తక్కెళ్లపల్లి శ్యామ్, దొంతాల నాగార్జున దోరేపల్లి మల్లయ్య, సోమలింగం, నర్సింహ, శైలజ బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# హేట్సాఫ్ మణుగూరు పోలీస్...

మణుగూరు, ఏప్రిల్ 01 (జనంసాక్షి):
సకాలంలో స్పందించి యువకుడు ప్రాణాలు కాపాడిన బ్లూ కోడ్ సిబ్బంది శభాష్ పోలీస్ అంటున్న మణుగూరు పట్టణ ప్రజలు. వివరాల్లోకి వెళ్తే సోమవారం ఒక వ్యక్తి తను ఆత్మ హత్యకు పాల్పడుతున్నట్లుగా 100కు డయల్ చేసి ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న బ్లూ కోర్ట్ పోలీసులైన కే. కృష్ణ భానోత్ వీర లు, ఎనిమిది నిమిషాల్లో ఆ ప్రదేశానికి చేరుకొని వెళ్లి చూడగా ఉరితాడు మీద కొన ఊపిరితో కొట్టు మిట్టాడుతున్న గుగులోత్ రవిని రక్షించారు. ఫిష్ మార్కెట్



వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సమాచారం తెలపగా అడ్రస్ తెలుసుకొని చంద్రబాబు నగర్ కు 8 నిమిషాల్లో చేరుకొని తలుపులు బద్దలు కొట్టి, తాడు కు వేలాడుతున్న గుగులోతు రవి ప్రాణాలు కాపాడడం తో పోలీస్ సిబ్బందికి మణుగూరు ప్రజలు డిఎస్పి రవీందర్ రెడ్డి సిఐ సతీష్ కుమార్ హ్యాట్సాఫ్ అంటూ అభినందించారు.

# ట్రాలీ, ఆటో ఢీ కొని ముగ్గురికి గాయాలు

కారేపల్లి, ఏప్రిల్ 01 (జనంసాక్షి) : కారేపల్లి మండలం కారేపల్లి క్రాస్ రోడ్ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న బలెరో ట్రాలీ, ప్యాసింజర్ ఆటో ఢీ కొని ముగ్గురు వ్యక్తులు గాయపడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. కారేపల్లి మండలం కొత్తతండాకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఆటోలో ఖమ్మం ఆసుపత్రికి వెళ్తున్నారు. ఎదురుగా బలెరో ట్రాలీ గ్యాస్ బండలతో వస్తూ ఆటోను ఢీ కొట్టింది. ఈప్రమాదంలో ఆటో పల్టీ కొట్టింది.దీనిలో ప్రయాణిస్తున్న అజ్మీర భీముడు, మారోని, డ్రైవర్ నాగరాజులకు తీవ్రగాయాలైనాయి. ప్రమాదాన్నిచూచిన వ్యక్తులు 108 కు కబురు చేయటంతో గాయాలైన వారిని 108లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.





## డాక్టర్ తోటకూరి అంజమ్మకు ఘన సన్మానం

ఖమ్మం రూరల్ ఏప్రిల్ 1(జనంసాక్షి)
గౌరవ డాక్టరేట్ అవార్డ్ గ్రహీత తోటకూరి అంజమ్మ ను ఘన సన్మానం చేశారు. సోమవారం సాయి గణేష్ నగర్ లోని మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యాలయంలో సన్మానోత్సవం జరిగింది ఈ సందర్భంగా
ముఖ్యఅతిథిగా పాల్గొన్న మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జాతీయ చైర్పర్సన్ డాక్టర్ చలమాల హైమావతి మాట్లా డుతూ సామాజిక సేవలో తోటకూర అంజమ్మ పాత్ర ప్రశంసనీయమన్నారు.. సేవలు మన ముందు కొనసాగించాలని అనంతరం సాయి గణేష్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో అంజమ్మను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కోట్ల శ్రీనివాసరావు కార్యదర్శి బైరెడ్డి నరేందర్ రెడ్డి కోశాధికారి గంధసిరి రమేష్ మద్దిరాల ప్రసాద్ పుల్లారావు జోగారావు వినోద నాగమణి మాధవి రుక్మిణి దుర్గా ఎస్ శ్రీనివాస్ గౌడ్ కృష్ణయ్య జీవశాస్త్ర ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు పెసర ప్రభాకర్ రెడ్డి బంజారా ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ తలంబ్రాలు ఇంటి వద్దకే..

**- టి ఎస్ ఆర్ టి సి. కి రూ.151 చెల్లిస్తే చాలు...**

బూర్గంపహాడ్ ఏప్రిల్ 01 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్రుల కళ్యాణోత్సవ తలంబ్రాలను భక్తుల ఇంటికే అందజేయాలని టి ఎస్ ఆర్ టి సి యాజమాన్యం నిర్ణయించింది. రూ.151 చెల్లిస్తే రాములోరి కళ్యాణ తలంబ్రాలను భక్తుల ఇండ్ల వద్దకు చేరవేస్తామని తెలిపింది. ఇందుకోసం టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలని, వివరాలకు 040-23450033, 040-69440000, 040-69440069 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని సూచించారు.



# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి జాతీయ పురస్కారం అవార్డు గ్రహీత మల్లి కేటి లావణ్య కు ఘనంగా సత్కారం

ప్రతి ఒక్కరూ నేటి ప్రపంచంలో నిలబడాలంటే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి..
పనులు వాయిదా వేసే తత్వానికి స్వస్తి పలకాలి..
ముందు చూపుతో ముందడుగు వేస్తూ భవిష్యత్తు కోసం కృషి చేయాలి..
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎన్విటి



దేవరకొండ ఏప్రిల్ 1 జనంసాక్షి :
బాలికలు, మహిళలు ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో, ఏకాగ్రతతో ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమవుతుందని, భయం వీడితే విజయం సొంతం అవుతుందని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి అన్నారు. సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి జాతీయ అవార్డు పురస్కారం పొందిన మల్లి కేటి లావణ్యను దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అధ్యక్షులు ఎన్విటి, గౌరవ అధ్యక్షులు డిజె సాంసంగ్ ఉమా మహేష్ సభ్యులతో కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి చెందిన మహిళ డాన్స్ మాస్టర్ లావణ్య కు జాతియ స్థాయి అవార్డు రావడం యావత్తు దేవరకొండ గర్వించదగ్గ విషయమని అన్నారు.తాను ఉచిత క్యాంపులు ఇస్తూ ఎంతోమంది విద్యార్థులను డాన్సర్లుగా తయారుచేసి, అలాగే తాను ఎన్నో పోటీలలో పాల్గొని విజయాలు సాధించి, జాతీయస్థాయి అవార్డు పొందడం, ముఖ్యంగా కరోనా టైం లో కరోనా అవగాహన పాట మీద నృత్య రూపంలో చక్కటి వీడియో సాంగ్ చేయడం, డాన్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరుస్తూ రాణిస్తు కళా రంగంలో వచ్చే యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఈ జాతీయ అవార్డు రావడానికి కారణమైన గురువు క్రాంతి మాస్టర్ని ప్రత్యేకంగా అభినందించారు. క్రాంతి మాస్టర్ డాన్స్ లో ఎంతో మంది విద్యార్థులకు డాన్సర్లుగా తయారు చేయడం, ఎంతోమంది మాస్టర్స్ గా ఎదగడం, ఇలా జాతీయ అవార్డు పొందడం, క్రాంతి మాస్టర్ని అభినందిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, జయలక్ష్మి, ప్రసన్న, వాసవి, డైరెక్టర్ వాసు,శ్రీనివాస్ యాదవ్, వంగూరు వెంకటేశ్వర్లు, హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు రా, చంద్రశేఖర్, కరాటే మాస్టర్ శ్రీను, నరేష్, డాన్స్ మాస్టర్ జగన్,లక్ష్మణ్, ప్రేమ్,నరేష్,నరహరి,నాగరాజు,సురేష్,చంట్టి,రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

## పిఓ మరియు ఏపీఓలకు మొదటి శిక్షణ కార్యక్రమం

నల్గొండటౌన్, ఏప్రిల్ 01(జనంసాక్షి):
92-నల్గొండ అసెంబ్లీ సెగ్మెంట్ విత్ ఇన్ 13 నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి పీవో మరియు ఏపీవోలకు మొదటి శిక్షణ కార్యక్రమం గవర్నమెంట్ బాలికల జూనియర్ కళాశాల నల్గొండ యందు ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి శిక్షణ కార్యక్రమంలో 92-నల్లగొండ అసెంబ్లీ సెగ్మెంట్ వితిన్ 13- నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రవి, తహసీల్దార్ నల్గొండ శ్రీనివాస్, కనగల్ తహసీల్దార్ పద్మ, తిప్పర్తి తహసిల్దార్ స్వప్న తదితరులు పాల్గొనడం జరిగింది.





# నవోదయలో మెరిసిన గ్రావిటి ప్రీమియర్ స్కూల్ విద్యార్థి

**విద్యార్థిని అభినందించి బహుమతి అందజేసిన గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ చైర్మన్ బోడ పూనియ నాయక్**

టేకులపల్లి ఏప్రిల్ 1 (జనంసాక్షి):
జాతీయస్థాయి నవోదయ ఫలితాలలో టేకులపల్లి మండలానికి చెందిన విద్యార్థి టేకులపల్లి లోని గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో చదువుతున్న మండలంలోని మద్దిరాల తండా కి చెందిన విద్యార్థి మాలోతు రిషి సీటు సాధించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ విద్యార్థి నవోదయలో సీటు సాధించడంతో ఉపాధ్యాయులు స్కూలు యాజమాన్యం విద్యార్థికి, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఆనవాయితీగా వొస్తున్న నానుడి అద్భుతాలు సృష్టించడంలో మాకు మేమే సాటి అంటు ప్రతీ సంవత్సరం లానే ఈ సంవత్సరం కూడా గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ విద్యార్థి ఆదివారం వెలువడిన జాతీయ స్థాయి నవోదయ ఫలితాలలో రిషి సీటు సాధించి చరిత్ర సృష్టించారు.ఈ సందర్భంగా గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ చైర్మన్ బోడ పూనియ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అద్భుతమైన వాతావరణంలో అన్నీ పోటీ పరీక్షలకు గాను విద్యార్థి ఏకాగ్రతతో కూడిన శిక్షణ ఇస్తూ పోటీ ప్రపంచంలో ఎటువంటి పోటీనైనా ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకొని చిన్న వయస్సు నుండే సమాజంలో విద్యా అవశ్యకాన్ని గుర్తించి పిల్లల భవిష్యత్తు సువర్ణ యుగం చేయడమే ఆశయమని అన్నారు.అంతే కాకుండా విద్యార్థుల సాధించిన ఈ విజయం ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని మున్ముందు బ్యాచ్ లను కూడా ఇదే విధంగా శిక్షణతో సీట్లు సాధించే విధంగా తయారు చేయడానికి మా సంస్థ ఎప్పుడు అహర్నిశలు శ్రమ పడుతూనే విద్యార్థుల, ఆశలు చిగురించేలా చేస్తుందని, తలిదండ్రులకు, విద్యార్థు లకు మిఠాయిలు పంచి అభినందించారు.



# డాక్టర్ తోటకూరి అంజమ్మకు ఘన సన్మానం..

ఖమ్మం రూరల్ ఏప్రిల్ 1(జనం సాక్షి )
గౌరవ డాక్టరేట్ అవార్డ్ గ్రహీత తోటకూరి అంజమ్మ ను ఘన సన్మానం చేశారు . సోమవారం సాయి గణేష్ నగర్ లోని మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యాలయంలో




సన్మానోత్సవం జరిగింది. ఈ సందర్భంగాముఖ్యఅతిథిగా పాల్గొన్న మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జాతీయ చైర్పర్సన్ డాక్టర్ చలమాల హైమావతి మాట్లాడుతూ సామాజిక సేవలో తోటకూర అంజమ్మ పాత్ర ప్రశంసనీయమన్నారు.. సేవలు మన ముందు కొనసాగించాలని అనంతరం సాయి గణేష్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో అంజమ్మను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కోట్ల శ్రీనివాసరావు కార్యదర్శి బైరెడ్డి నరేందర్ రెడ్డి కోశాధికారి గంధసిరి రమేష్ మద్దిరాల ప్రసాద్ పుల్లారావు జోగారావు వినోద నాగమణి మాధవి రుక్మిణి దుర్గా ఎస్ శ్రీనివాస్ గౌడ్ కృష్ణయ్య జీవశాస్త్ర ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు పెసర ప్రభాకర్ రెడ్డి బంజారా ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ముగిసిన ఐడియాథాన్ వర్క్ షాప్



రఘునాథపాలెం,ఎప్రిల్01(జనంసాక్షి) ప్రస్తుతం చేసే ఆలోచనలే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల లో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఐడియాథాన్ వర్క్ షాప్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రానున్న తరం పూర్తిగా మానవ మేధస్సు పైనే ఆధారమై ఉందని, వినూత్న ఆలోచనలు చేయనిదే భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందని తెలిపారు.ఆర్.డి.ఐ.వో వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యకలాపాలకు విద్యార్థుల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలకు కార్యరూపం ఇచ్చారని, వారి ఆలోచనలను ఎక్స్పో రూపంలో ఈ రోజు ప్రదర్శించారని వారు తెలిపారు. మొత్తంగా 47 కొత్త ఆలోచనలను ప్రదర్శింగా, ప్రతిభ కనబరచిన విజేతలకు బహుమతులు అందించినట్లు వారు తెలిపారు.విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి వర్క్ షాప్ లు ఉపయోగపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాప్కు కొనసాగింపుగా త్వరలో హేక్ థన్ రూపంలో ఈ ఆలోచనలకు ఒక రూపం కల్పిస్తామని వారు తెలిపారు. ఎంపిక చేసిన విద్యార్థులకు అప్రెంటిస్ శిక్షణను ఇచ్చి జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఐవో సి.ఈ.ఒ. ఎస్. కార్తిక్, ఎన్. శ్రీకాంత్ వారి సిబ్బందితో పాటుగా కళాశాల యిన్నోవేషన్ సెల్ ఇన్ చార్జిలు డా?యన్. శ్రీనివాసరావు, డా? స్ఫూర్తి, డా? మెర్లిన్ లిండా, డా? సుధీర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ తోటకూరి అంజమ్మకు ఘన సన్మానం




ఖమ్మం రూరల్, ఎప్రిల్ 01 (జనంసాక్షి): గౌరవ డాక్టరేట్ అవార్డ్ గ్రహీత తోటకూరి అంజమ్మను ఘన సన్మానం చేశారు . సోమవారం సాయి గణేష్ నగర్ లోని మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యాలయంలో సన్మానోత్సవం జరిగింది. ఈ సందర్భంగాముఖ్యఅతిథిగా పాల్గొన్న మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జాతీయ చైర్పర్సన్ డాక్టర్ చలమాల హైమావతి మాట్లాడుతూ సామాజిక సేవలో తోటకూర అంజమ్మ పాత్ర ప్రశంసనీయమన్నారు. సేవలు మన ముందు కొనసాగించాలని అనంతరం సాయి గణేష్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో అంజమ్మను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పోట్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బైరెడ్డి నరేందర్ రెడ్డి, కోశాధికారి గంధసిరి రమేష్, మద్దిరాల ప్రసాద్, పుల్లారావు, జోగారావు, వినోద, నాగమణి, మాధవి, రుక్మిణి, దుర్గా, ఎస్ శ్రీనివాస్ గౌడ్, కృష్ణయ్య, జీవశాస్త్ర ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు పెసర ప్రభాకర్ రెడ్డి, పంజాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు




ఖమ్మంటౌన్, ఏప్రిల్1.(జనంసాక్షి) : మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో స్థానిక అజీజ్ గల్లీ లోని, జెఐహెచ్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో ముఖ్య అతిదులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు, విశిష్ట అతిథులుగా ఎంపీజే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ఎం.డి. సాదిక్ అహ్మద్, ఖమ్మం పౌర సమితి అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమమును ఉద్దేశించి తుమ్మల యుగంధర్ మాట్లాడుతూరంజాన్ మాసం అతి పవిత్రమైనదని, పేదలను జకాత్ పద్ధతిలో ఆదుకోవడం తనకు ఎంతో నచ్చిన అంశమని పేర్కొన్నారు. సాదిక్ అహ్మద్ మాట్లాడుతూ ఇటువంటి ఇఫ్తార్ విందులతో మత సామరస్యం వెల్లి విరుస్తుందని, అన్నారు. మహమ్మద్ జావేద్, డా. పులిపాటి ప్రసాద్ లు మాట్లాడుతూ నెల రోజులపాటు ముస్లిం సోదరులు నిర్వహించే ఉపవాస దీక్షలు సమాజ హితానికి ఎంతగానో ఉపయోగపడ తాయని తెలిపారు. జిల్లా ఎంపీజే అధ్యక్షులు షేక్. ఖాసిం మాట్లాడుతూ రంజాన్ అంటే పవిత్ర ఖురాన్ అవతరించిన మాసమని, అందుకు కృతజ్ఞతగా ప్రపంచంలోని ముస్లింలందరూ కఠినమైన ఉపవాస దీక్షను పాటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ అశ్రీఫ్, బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్రు నాయక్, ఎంపీజే సభ్యులు ఆశ్రీన్, అజీజ్, గఫార్, రఫీక్, పాషా, జిలాని, కొదమూరు భద్రయ్య, వెంకన్న, శ్రీనివాస్, రమేష్, వేణు, హుస్సేన్ మియా, నాగుల్ మీరా, గౌస్, రహమాన్, ఎంపిజే మీడియా కన్వీనర్ టి.ఎస్. చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డులో పెండింగ్లో ఉన్న అన్ని క్లైయిమ్స్ పూర్తి చేయాలి..




ఖమ్మంటౌన్, ఎప్రిల్ 01(జనంసాక్షి) ఈ రోజున ఖమ్మం నగరంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ ఆడెపు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెరబోయిన ఎంకన్న గోస్ పుల్లయ్య లు-మాట్లడుతు, కార్మికులకు ఇస్తున్న ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ తక్కువగా వస్తుందని అది జీవించటానికి సరిపోదని ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ పెంచాలని దేశవ్యాప్తంగా కార్మికులు కోరిన . సిబిటి సిఫారసు చేసిన కేంద్రం ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు కనుక %జూఖీ% పెన్షన్ను పదివేల రూపాయలకు పెంచి ఇవ్వలని అన్నారు భవన నిర్మాణ కార్మికులకు సంక్షొమ బోర్డు ద్వారా ఇస్తూన్నటువంటీ బెనిఫిట్స్ ను పెంచాలని పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బెనిఫిట్స్ ని తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కోటేశ్వరరావు లెనిన్ ప్రభాకరు కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడి ఇచ్చే వరి విత్తనం బయోసిడ్ 899

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 1 (జనంసాక్షి) అధిక దిగుబడి ఇచ్చే వరి విత్తనం బయోసిడ్ 899 అని నరేష్ అగ్రిమాల్ ఓనర్ నరేష్ అన్నారు.ఈ సందర్భంగా వారు యాస ప్రభాకర్ రెడ్డి పొలంలో 899 వరి ని పరిశీలించడం జరిగింది వారు మాట్లాడుతూ బయోసిడ్ 899 విత్తనం ద్వారా అధిక దిగుబడి వస్తుంది అని రైతులకు అందరికి తెలియజేయడం జరిగింది బయోసిడ్ 899 విత్తనాలు మళ్ళీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో మన గ్రోమోర్ సెంటర్ ఆర్ఎస్ఎం బయోసిడ్ ఎండిఓ నవీన్ వెంకన్న సోములు శ్రీను రవి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బుగ్గపాడు ఆదివాసిలపై పోలీసు దాడులను ఖండించండి..

## ఆదివాసీలపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలి..

## ఆవునూరి మధు డిమాండ్..

**ఖమ్మం ఆర్సి, ఎప్రిల్ 01 (జనంసాక్షి):**బుగ్గపాడు ఆదివాసీలపై జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. సోమవారం న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి మండలం బుగ్గపాడు -చంద్రా యపాలెంలో జరిగిన ఘటనకు కారణం అటవీశాఖ అవలంబిస్తున్న ద్వంద విధానాలేనని అన్నారు.చంద్రాయపాలెం- బుగ్గపాడు పరిధిలోని సర్వేనెంబర్ 343,359 లో గల 400 ఎకరాల భూములలో 170 ఎకరాలకు 50 సంవత్సరాల క్రితమే ఆనాటి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని, రెవెన్యూ డిపార్ట్మెంట్ రైతులకు హక్కు పత్రాలు అందజేసిందని, వీరి పూర్వీకులు కొంతకాలం సేద్యం చేసుకున్నారని, భూమి సారవంతమైనది కాకపోవడంతో పంటలు సరిగా పండక పోవడం వలన అటవీ శాఖ వారు వీ.యస్.ఎస్ ల పేరుతో జామాయిల్ మొక్కలు పెంపకం చేసి వచ్చినటువంటి ఆదాయాన్ని పట్టాలు కలిగిన ఆదివాసి రైతులకు అందజేస్తామని తెలిపారని అన్నారు. కానీ యుకాలిప్టస్ వల్ల వచ్చిన ఆదాయాన్ని కొందరి రైతులకు ఇచ్చి మరి కొంతమంది రైతులకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. హక్కు పత్రాలు కలిగిన ఆదివాసి రైతులు తమ భూములను తమకు స్వాధీనం చేయాలని కోరినా ఇప్పటివరకు ఫారెస్ట్ వారు అటువంటి చర్యలు ఏమి తీసుకోలేదని విమర్శించారు.బుగ్గపాడు ఆదివాసి రైతులు తమ భూములను తామే దున్నుకొని సేద్యం చేసుకుంటామని కొన్ని సంవత్సరాలుగా ఫారెస్ట్ వారికి అర్జీలు పెట్టుకున్న పట్టించుకోలేదని అన్నారు. చంద్రాయపాలెం రైతులు ఆ భూములలో నరికిన జామాయిల్ వ్యర్థాలను శుభ్రపరుస్తున్నారని, ఈ భూములలో పనులను ఆపివేయాలని బుగ్గపాడు ఆదివాసీలు చాంద్రాయపాలెం ఆదివాసీలను అడ్డుకోవడంతో సమస్య జెటిలింగా మారిందని విమర్శించారు.ఎన్నో సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులకు తెలియజేసినప్పటికీ భూ సమస్యను పరిష్కారించలేదని భూములను ఫారెస్ట్ వారు తీసుకొని జామాయిల్ వేసి లాభాలు ఘడిస్తున్నారని, దీనిని ప్రశ్నిస్తున్న ఆదివాసీలపై అణచివేత మొదలుపెట్టారన్నారు. తక్షణమే ఈ ఘటనపై ప్రభుత్వం ఎంక్వయిరీ కమిటీ వేసి పట్టాలున్న భూములను అక్కడి ఆదివాసి ప్రజలకు పంపకం చేయాలని,ఆదివాసీరైతులు, మహిళలపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.విచక్షణారహితంగా మహిళలని కూడా చూడకుండా గాయపరిచిన పోలీసుల దాడులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని కోరారు.ప్రభుత్వ అధికారులపై ఆదివాసీలు దాడులు చేయడం సమస్య పరిష్కారానికి దోహదం చేయదని, మరింత జటిలంగా మారుతుందని, ఆదివాసిలు సమన్వయం పాటించాలని ఆయన కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకులు నాగేశ్వరరావు, అఖిలభారత రైతు కూలి సంఘం(ఏఐకేఎంఎస్) ఖమ్మం జిల్లా కార్యదర్శి వై.ప్రకాష్, ప్రగతిశీల మహిళా సంఘం(%బూాఔ%)ఖమ్మం జిల్లా కార్యదర్శి వై.జానకి పాల్గొన్నారు.

# తాగు,సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

## మంత్రి ఉత్తమ్ సహకారంతో లిఫ్ట్ పునరుద్ధరణ పనులు..

## గుండె బోయిన గూడెం లిఫ్ట్ పనులను పరిశీలించిన నాయకులు..

## కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతుల కల సహకారం కానుంది..



పాలకీడు (జనంసాక్షి):
కృష్ణా నదిపై గుండెబోయిన గూడెం వద్ద రూ.118.70 కోట్ల అంచనాతో నిర్మాణం చేపడుతున్న ఎత్తిపోతల పథకం పనులను సోమవారం.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పరిశీలించారు.జాన్ పహాడ్ మేజర్ చివరి భూములకు నీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకం పనులు గత కొంతకాలంగా నిలిచిపోయాయి.ఈ పథకం పూర్తయితే తాగు,సాగునీరు అంది ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయని. స్థానిక నాయకులు, రైతుల విజ్ఞప్తితో రాష్ట్ర భారీ నీటిపారుదల. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.గుండెబోయిన గూడెం వద్ద ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు స్థానిక నాయకులు తెలిపారు.ఈ నేపథ్యంలో పథకం యొక్క ఉద్దేశాన్ని అంచనా విలువను డిఈ వారికి వివరించారు.పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఎత్తిపోతల పథకం నిర్మాణ ప్రదేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని తీసుకొచ్చి స్థానిక రైతులతో కలిసి చర్చించి మరికొన్ని గ్రామాలకు ఈ పథకం చేకూరేలా మంత్రిని కలిసి చర్చిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో.ఎంపీపీ గోపాల్, జడ్పిటిసి బుజ్జి మోతిలాల్, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు,స్థానిక రైతులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. పాల్గొన్నారు

# కార్మికులకు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

## -మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని డివిజన్ తాపీ పనివారల సంఘం కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఇంజనీర్లు ప్లాన్ మాత్రమే ఇస్తారు, వాటిని ఆచరణలోకి తెచ్చి సుందరమైన భవనాలు నిర్మించే కార్మికులే నిజమైన ఇంజనీర్లని అన్నారు.గృహ యజమానుల మన్ననలు పొందేల నాణ్యత, ప్రమాణాలు పాటిస్తూ భవనాలు నిర్మించాలన్నారు. కష్టపడే ప్రతి కార్మికునికి ఎల్లవేళలా సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. సంఘాలకు అతీతంగా కార్మికులందరూ కలిసికట్టుగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు.తన రాజకీయ జీవితంలో కార్మికులతో అత్యంత సన్నిహిత సంబంధం కలిగి ఉన్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక కుటుంబాల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. కార్మిక కుటుంబాల పిల్లలకు చదువు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం డివిజన్ తాపీ పనివారల సంఘం నూతన అధ్యక్షులుగా వల్దాస్ శ్రీను పాటు నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు గుత్తి నగేష్, ఉపాధ్యక్షులు ఇరువదిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి కోట శ్రవణ్, సహాయ కార్యదర్శి కుంచం రవి, కోశాధికారి పోలగాని భిక్షం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కళ్లేపల్లి నరేష్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం ఐఎన్టీయుసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ కళ్లేపల్లి నరేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని సంఘ కార్యాలయంలో ఐఎన్టీయుసీ రాష్ట్ర అధ్యక్షులు మురారి చేతిలో మీదుగా నియమక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టీయుసీ పని చేస్తుందని అన్నారు.తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రంగాలలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమం, హక్కుల కోసం నిరంతరం పని చేస్తానని అన్నారు. సంఘ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రాజు, మీసాల ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.



# సాధారణ ఎన్నికల నిర్వహణపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి..

## జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

తుంగతుర్తి ఏప్రిల్1(జనం సాక్షి)
సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల నిర్వహణపై ప్రేసీడింగ్ ఆఫీసర్లు సహాయ ప్రేసీడింగ్ ఆఫీసర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా పిఓలకు ఏపీవో లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వారికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈవీఎంల పనితీరు ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా మాక్ పోల్ నిర్వహణ. కంట్రోల్ యూనిట్. వివి ప్యాట్ ల ఉపయోగ తో పాటు ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని పోలింగ్ బూతులలో సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని కోరారు .పోలింగ్ ప్రక్రియ సజావుగా పకడ్బందీగా జరిగేందుకు ప్రణాళిక బద్ధమైన కార్యాచరణ రూపొందించుకోవాలని ఆమె సూచించారు. ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ఈ శిక్షణను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం రూపొందించిన మార్గదర్శకాలు నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని కోరారు. అనంతరం ఈవీఎంల పనితీరు ఎన్నికల నియమావళి విధులపై మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు రమణారెడ్డి. అమీన్ సింగ్ తో డిప్యూటీ తాసిల్దార్. తోపాటు అధికారులు పీవోలు ఏపీవోలు పాల్గొన్నారు

# బీజేపీ యువమోర్చా జిల్లా కార్యదర్శిగా భూతరాజు భరత్ కుమార్ నియామకం

కొండమల్లేపల్లి ఏప్రిల్ 1 జనం సాక్షి :
భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా కార్యదర్శిగా కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన భూతరాజు భరత్ కుమార్ సోమవారం నియమితులయ్యారు ఈ సందర్భంగా భూతరాజు భరత్ కుమార్ మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ, కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు బొడిగె సాంబశివ గౌడ్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపే ధ్యేయంగా కృషి చేస్తానని అన్నారు నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలిపారు.



# గట్టు ఫౌండేషన్ అధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు ప్రారంభించిన ఎం.పి.పి.

యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం ఏప్రిల్ 01 (జనంసాక్షి) :
చలివేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండాకాలందృష్టిలో ఉంచుకొనిప్రజల దాహార్తి తీర్చడానికిగట్టు నిఖిల్ ఫౌండేషన్ ద్వారా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని గట్టు నిఖిల్ ఫౌండేషన్ చైర్మన్ గట్టు తేజస్వి నిఖిల్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుడు ఆకుల దేవయ్య ,యువకులు సీతరాజు, మహాదేవుని భాను, లక్ష్మీకాంత్, భాస్కర్, శ్రీకాంత్, శ్రీను, శ్రీకాంత్, జివిలికపల్లి సత్తయ్య, రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత



తుంగతుర్తి ఏప్రిల్ 01 (జనంసాక్షి)
రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లతా రైతులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని తుంగతుర్తి, వెలుగుపల్లి, వెంపటి, రామన్నగూడెం తండ, గొట్టిపర్తి గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా వెలుగు పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబుతో కలిసి అడిషనల్ కలెక్టర్ లతా ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183 మద్దతు ధర నిర్ణయించిందని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని సిబ్బందికి సూచించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లర్లకు పంపించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాల న్నారు. కొనుగోలు చేసిన ధాన్యం, రైతు వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేయాలన్నారు. నమోదు చేసిన అనంతరం 24గంటల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బు జమ చేస్తుందని తెలిపారు. రైతుల నుంచి ?ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చామల రమణారెడ్డి, ఎంపీ ఓ భీమ్ సింగ్ నాయక్, ఏ పీ ఓ నరసయ్య, అగ్రికల్చర్ అధికారి బాలకృష్ణ, ఏవో ప్రసన్న, సీ సీలు యాదగిరి, నర్సింగ్ నాయక్ ,నర్మద తో ఆయా గ్రామాల మహిళా సంఘం కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

చింతపల్లి ఏప్రిల్ 01(జనం సాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చింతపల్లి ఎమ్మార్వో పి విజయ్ కుమార్, ఎంపీఓ పి శ్రావణ కుమారి, రిబ్బన్ కట్ చేసి సోమవారం ప్రారంభించారు. అనంతరం రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే తూకంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ యాదయ్య, ఏఈఓ లు ఎ,నర్సింహ్మా , యం ,మౌనిక , సంఘ కార్యదర్శి యం ,రాజశేఖర్ రెడ్డి , సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్నా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..



తుంగతుర్తి ఏప్రిల్ 1(జనంసాక్షి)
నియోజకవర్గం మద్దిరాల మండలం కుక్కడం గ్రామంలోని నిరుపేద రైతు కుటుంబాని ఆదుకొని తన దాతృత్వాన్ని చాటుకున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. వివరాలు కెళ్తే కుక్కడం గ్రామానికి చెందిన బర్పట్టి రాములు ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులకై ఆర్థిక భారంతో కాలేజీ ఫీజులు కట్టలేని దీనస్థితిలో ఉండడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని హైదరాబాద్లో మంత్రి నివాసంలో కలవడం జరిగింది. దీంతో విషయం తెలుసుకున్న మంత్రి తన కూతురు ఇంజనీరింగ్ మరియు కొడుకు ఇంటర్మీడియట్ ప్రయివేటు కాలేజీ ఫీజులను కడతానని హామీ ఇచ్చి భవిష్యత్తులో ఆ విద్యార్థులిద్దరి పైచదువులకు నాదే భరోసా అని హామీ ఇస్తూ తక్షణమే మంత్రి గారి సహాయకులు దూది గాని సైదులు చేతులమీదుగా లి50,000/- వేల రూపాయలులి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుక్కడం మాజీ సర్పంచ్, మరియు మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మరియు యువమోర్చాల జిల్లా కార్యవర్గ సభ్యులతో సమావేశం

## జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి




నల్గొండటౌన్, ఏప్రిల్ 01(జనంసాక్షి)
బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి నూతనంగా నియమించబడిన బిజెపి మరియు యువ మోర్చాల జిల్లా కార్యవర్గ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులను అందరిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు, అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను బూతు స్థాయిలో ప్రచారం చేసి నల్లగొండ జిల్లా లో బిజెపిని బలోపేతం చేయడానికి కృషి చేయాలి అని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి కు పూల గుచ్చం అందించి శాలువాతో సత్కరించి వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి చెనమోని రాములు జిల్లా కోశాధికారి ఫకీరు మోహన్ రెడ్డి కార్యాలయ కార్యదర్శి పాశం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు దర్శనం వేణు మండల వెంకన్న రేపాల పురుషోత్తం రెడ్డి శిరీష ఓబీసీ మోర్చ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రావిరాల కాశమ్మ, ఎస్టి మోర్చా అధ్యక్షుడు బాలాజీ నాయక్, యువ మోర్చ ప్రదాన కార్యదర్శి రేవల్లి కిరణ్, యువ మోర్చాజిల్లా కార్యదర్శి శాంతి స్వరూప్, శ్రీకాంత్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి ఇబ్బందులు లేకుండా చూడాలి..

## ఆర్డిఓ శ్రీనివాసులు..

నేరేడుచర్ల (జనంసాక్షి)
పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు మంచి నీటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు మంచి నీటి సరఫరా లైన్లు, బోరింగ్ రిపేర్లు పూర్తిగా చేయవలసిందిగా, నల్లాలు రాని దగ్గర వాటర్ ట్యాంకుల ద్వారా మంచి నీటి సరఫరా చేయాలని ఆర్డీవో వి.శ్రీనివాసులు అన్నారు.సోమవారం నేరేడుచర్ల పురపాలక సంఘం కార్యాలయం నందు మంచి నీటి సరఫరా పై సమీక్ష నిర్వహించి, 06,08 వార్డుల్లో నందు పైపులైన్ల రిపేర్లు తనఖీ చేశారు.మున్సిపల్ ఆఫీస్ నందు ఇంకుడు గుంతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ ఏ.ఈ స్వాతి,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలి..

తుంగతుర్తి ఏప్రిల్ 1 (జనంసాక్షి):
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని భువనగిరి పార్లమెంటు ఇన్చార్జి ప్రబారి పాపారావు పార్లమెంట్ కన్వీనర్ బండారపు లింగస్వామి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన బిజెపి ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దశ దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ప్రతి ఒక్కరు గెలిపి లక్ష్యంగా పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించి బిజెపికి ఓటు వేసే విధంగా వారిని సన్నద్ధులుగా తయారు చేయాలన్నారు. భువనగిరి పార్లమెంటు లో కాషాయ జెండా ఎగురవేసి మళ్లీ నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేయాలన్నారు. నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేకత ఉందని అన్నారు అది కేవలం 3 వల్లనే సాధ్యమైందని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ కాప రవి సంకినేని రవీందర్రావు దోనూరి వీరారెడ్డి ఉమా మహేశ్వరరావు లాభార్థి ప్రముఖ డాక్టర్ ప్రియదర్శిని పార్లమెంట్ కోకన్వీనర్ శ్రీనివాస్,అసెంబ్లీ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, దీన్ దయాల్ మందిరాల మండల అధ్యక్షులు భూతం సాగర్. గౌరు శ్రీనివాస్, గుంటి సతీష్,గుదే మధుసూదన్ యాదవ్, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉత్తమ్ పద్మావతి దంపతుల పెళ్లిరోజు వేడుక

## - యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్న ప్రసాదం



హుజూర్ నగర్ ఏప్రిల్ 1 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ పద్మావతి దంపతుల వివాహ వేడుకను కాంగ్రెస్ పార్టీ నాయకులు హుజూర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. సోమవారం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కుక్క డప్పు మహేష్ గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షులు ఆవుల హరికృష్ణ యాదవ్ ల ఆధ్వర్యంలో స్థానిక అనాధ పిల్లలకు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పద్మావతి దంపతులకు వివాహ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉత్తమ్ పద్మావతి దంపతులు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని వెంకన్న గౌడ్, కస్తాల దిల్, జక్కుల సందీప్, వార్డెన్, అనాధ పిల్లలు ఉన్నారు.

# ఈగా దయాకర్ గుప్తాను సన్మానించిన నాయకులు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ గ్లోబల్ ఈసి మెంబర్,వాసవి మాత సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త కాశీ విశ్వేశ్వర స్వామి ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న దానం సత్రం వారణాసి ట్రస్ట్ కమిటీ లో జాయింట్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేసి దయాకర్ గుప్త సేవలను గుర్తించి కాశీ ఆర్యవైశ్య సత్రంలో జాయింట్ సెక్రటరీగా కమిటీ లోకి తీసుకోవటం సూర్యాపేటకు గుర్తింపు వచ్చిందని తెలిపారు. అనంతరం ఈగా దయాకర్ గుప్త మాట్లాడుతూ కాశీ విశ్వనాధుడి అనుగ్రహంతో చైర్మన్ రత్నకుమార్ తన మీద నమ్మకం, అభిమానంతో ఇచ్చిన బాధ్యతను సేవగా భావించి ఈ ప్రాంతం వారు కాశీ యాత్రకు వెళ్ళినపుడు ముందుగా సంప్రదిస్తే సత్రం కమిటీ సహకారంతో కాశీలో తక్కువ రుసుము తో గదుల వసతి,ఉచిత భోజన సదుపాయం కల్పించే అవకాశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య



మహాసభ అధ్యక్ష కార్యదర్శులు మిర్యాల శివకుమార్, బోల్లం సురేష్, కోశాధికారి గుడిపాటి రమేష్, సభ్యులు నూకా వెంకటేశం గుప్త, నరేంద్రుని విద్యాసాగర్ రావు, పబ్బా ప్రకాష్ రావ్ ,గోపారపు రాజు, తాళ్లపల్లి రామయ్య, కొత్త మల్లికార్జున్, గుండా రమేష్ ,పోతుగంటి వెంకటేశ్వర్లు, బెలిదే అంజయ్య, మిరియాల సుధాకర్, గుండా శ్రీధర్, గుడిపాటి నాగేశ్వరరావు, రాచకొండ శ్రీనివాస్ ఇల్లందుల జగన్, పాల్వాయి శ్రీనివాస్, గుండా కృష్ణమూర్తి,ఇమ్మడి లక్ష్మీనారాయణ, ఈగ విజయలక్ష్మి, మిర్యాల కవిత, ఉప్పల మంజుల,ఇమ్మడి పద్మ, కంచర్ల లీల తదితరులు పాల్గొన్నారు.

# ఐరిస్ విధానాన్ని తక్షణమే ప్రవేశపెట్టాలి

## -యల్కసోమయ్య గౌడ్

హుజూర్ నగర్, ఏప్రిల్ 1 (జనంసాక్షి):



భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న అనేక మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు కార్డులను కొత్తగా లేదా రెన్యువల్ చేసుకునే సమయంలో వేలిముద్రలు పడక కార్డును కోల్పోతున్నారని తద్వారా కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతున్నారని భవన నిర్మాణ కార్మిక సిఐటియు అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఉపాధ్యక్షులు ఉపతల నరేష్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సోమయ్య గౌడ్ మాట్లాడుతూ డైలీ పని చేసే భవన నిర్మాణ కార్మికులు చేతి వేళ్ళు అరిగి కొత్త కార్డు పొందాలన్నా లేదా రెన్యువల్ చేయించుకోవాలన్నా మీసేవ కేంద్రాలకు వెళ్తే వేలిముద్రలు పడక కొత్త కార్డు కానీ రెన్యువల్ కానీ పొందలేకపోతున్నారు. దీని ద్వారా కార్మికులు మరణించిన, పెళ్లిళ్లు, ప్రసుతి సహాయం లాంటి తదితర సంక్షేమ పథకాలు కార్మికుల కుటుంబాలకు అందకుండా పోతున్నాయపోతున్నాయని, ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఐరిస్ తో (కంటి చూపుతో) తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి కార్డును నూతన, రెన్యువల్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, కోశాధికారి కంచుపాటి రాంబాబు, షేక్ ముస్తఫా, తమ్మిశెట్టి రాములు, పల్లపు రామకృష్ణ, ఉపతల వెంకన్న, ములకలపల్లి పద్మ, ఉపతల రామకృష్ణ, సూర్యనారాయణ చారి, నాగేశ్వరరావు, రాకేష్, రోజమ్మ, చిన్న సైదులు, అక్బర్, షేక్ మీరా, తిరపయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



# నగదు పట్టివేత..

చింతపల్లి ఏప్రిల్ 01(జనం సాక్షి) చింతపల్లి మండలం గొడకొండ్ల రిజర్వాయర్ సమీపంలో వాహనాలు తనిఖీ చేయుచుండగా లోకసభ ఎన్నికల దృశ్య ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా, ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా డబ్బులు తరలిస్తున్న అటువంటి చిత్రియాల సైదారావు నుండి 1.40.000 రూపాయలను, అదే విధంగా ఎల్లబోయిన నాగరాజు నుండి 99,000 రూపాయలను స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి డిటిఓ నల్గొండ సేఫ్ కస్టడీలో పంపించినట్లు చింతపల్లి ఎస్సై బి యాదయ్య తెలిపారు...

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మునుగోడు ఏప్రిల్01 (జనంసాక్షి): మండలంలోని కొరటికల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మహిళా సంఘం అధ్యక్షురాలు భారతమ్మ,అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ డి.మైసేశ్వరరావు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తదనంతరం వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని తాలు లేకుండా తేమ17శాతం మించకుండా ధాన్యాన్ని కేంద్రానికి తరలించాలన్నారు. ఏగ్రేడ్ ధాన్యానికి 2203 రూపాయలు,బిగ్రేడ్ ధాన్యానికి 2183రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. దళారులకు ధాన్యాన్ని విక్రయించి రైతులు మోసపోవద్దని సూచించారు. ఈకార్యక్రమం లో ఏఈఓ దుర్గభవాని,సిసి శ్రీనివాస్, వివోఏరోజా,టాబ్ ఆపరేటర్ రామలింగం, గ్రామసంఘాల సభ్యులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఓటు ఆవశ్యకతపై అవగాహన పెంచాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో స్వీప్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి సద్దల చెరువు వరకు 5 కె రన్ నిర్వహించారు. శంకర్ విలాస్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించి ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రలోభాలకు లొంగవద్దని నిర్భయంగా ఓటు వేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, డీఈఓ అశోక్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదు

## శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యం

కొండమల్లేపల్లి ఏప్రిల్ 1 జనంసాక్షి :
ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పదని శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ ముత్యపు రెడ్డి అన్నారు కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి పదవీ విరమణ పొంది సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ సన్మానోత్సవం జరుపుకుంటున్న చనగాని ఈదయ్య కళమ్మ గార్ల పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన చనగాని ఈదయ్య ప్రభుత్వ ఉద్యోగానికి ముందు శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా, తెలుగు, సంస్కృతం ఆధ్యాపకులుగా ఎంతో మంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారు శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల అభివృద్ధికి ఎన్నో సేవలందించారన్నారు చనగాని ఈదయ్య ఎంతో సౌమ్యులు అని ఉద్యోగంలో చాలా గుర్తింపు తెచ్చుకుని అంకిత భవంతో పని చేశారని తెలిపారు చనగాని ఈదయ్య పదవీ విరమణ తరువాత కూడా చక్కటి జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని తెలుపుతూ చనగాని ఈదయ్య కలమ్మ దంపతులకు ఘనంగా సన్మానించారు వారితోపాటు ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్స్, శ్రీ వెంకటేశ్వర బీఈడి కళాశాల యాజమాన్యం శంకర్, ముత్తయ్య, భాషా, జమాల్ బీ,సబిత, నవీన్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు




# 104 ఉద్యోగులకు తక్షణమే జీతాలు ఇవ్వాలి సిపిఐ డిమాండ్

నేరేడుచర్ల (జనంసాక్షి):



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వెయ్యి మూడు వందల యాభై మంది104 ఉద్యోగులకు తక్షణమే జీతాలు చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులడు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నేరేడుచర్లలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్ తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ 104 ఉద్యోగులు 20 సంవత్సరాలుగా చాలీచాలని జీవితాలతో అవస్థలుపడుతున్నారని అన్నారు. ఔట్సోర్సింగ్ కొలువు,చాలీచాలని జీవితాలు అది కూడా ప్రతి నెల అందని జీతాలతో వారు ఇబ్బంది పడుతున్నారన్నారు. గత ఐదు నెలలుగా జీతాలు లేక వారి బాధ వర్ణనాతీతమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తక్షణమే వారి బకాయి జీతాలను విడుదల చేయాలని కోరారు.

## ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక చేయూత

చింతలపాలెం (జనంసాక్షి)



సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం,దొండపాడు గ్రామంలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తంకుమార్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంకి వచ్చిన దొండపాడు ముద్దుబిడ్డ ఎహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,మైక్ టీవీ అధినేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు అన్నపురెడ్డి అప్పి రెడ్డి దొండపాడు మాలపల్లి లో మాలలకు ముత్యాలమ్మ గుడి నిర్మాణం కొరకు రెండు లక్షలు ఇస్తా అని హామీ ఇవ్వడం జరిగింది,హామీలో భాగంగా దొండపాడు గ్రామంలో సోమవారము మాలపల్లి లో ఉన్న ముత్యాలమ్మ గుడి దగ్గరికి వచ్చి స్వామి దగ్గర కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,సీనియర్ నాయకులు మాజీ డిసి చైర్మన్ అన్నపురెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,గోపిరెడ్డి పుల్లారెడ్డి,కొండ వీరారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నకేసీ వెంకయ్య,గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గుజ్జుల యర్ర రెడ్డి, చింతలపాలెం మండల సోషల్ మీడియా కన్వీనర్ దొంగల కార్తీక్,పల్లెర్ల శ్రీనివాస్ రెడ్డి పోతుల కలమ్మ,సాలె రాములు,ప్రభాకరు, సాలె నాగరాజు,మాల పెద్దలు,గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆనాటి తెలంగాణ రైతుల దుస్థితినీ తలపిస్తున్న బోర్లు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 1,(జనం సాక్షి) ఆనాటి తెలంగాణ రైతుల దుస్థితి నీ బోర్లు తలపిస్తున్నాయని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు అన్నారు.తమ పంటలు అన్ని ఎండిపోయి అప్పుల పాలయ్యామని, కేసీఆర్ ఉన్నన్ని రోజులు రైతులు బాగున్నారని , మళ్ళీ కేసీఆర్ గారే సీఎం కావాలన్న మల్లయ్య వీడియోను చూసి చలించిపోయాను కేటీఆర్ అన్నారు.ఇచ్చిన మాట నిలుపుకుంటు ఇవ్వాళ ముషంపల్లి గ్రామంలో రైతు మల్లయ్య ను, కలవడం ఎంతో సంతోషంగా ఉందన్న రు.ముచంపల్లికి చెందిన రాంరెడ్డి,పేరు బోర్ల రామిరెడ్డిగా మారిందనీ,గండేపోయిన మల్లయ్య యాదవ్, బోర్ల రామిరెడ్డిల,పరిస్థితులు తెలుసుకున్న తర్వాత మనసున్న ప్రతి ఒక్కరికి బాధ కలుగుతుందనీ ఆవేదన చెందారు.అందుకే మల్లన్నను ప్రత్యేకంగా కలిసేందుకు ఈరోజు ముషంపల్లికి రావడం జరిగిందనీ,రామ్ రెడ్డి అన్నను కలిసినా, మల్లన్నను కలిసినా, కొంతమంది మహిళలను కలిసినా, గత పది సంవత్సరాలలో ఏ రోజు తాగునీటికి, సాగునీటికి కొరత రాలేదని చెప్పిరు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పంటలు ఎండిపోయినయ్, తాగునీరు దొరకని పరిస్థితి ఉందని తమ దినావస్థను చెప్పుకుంటున్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని ప్రతి ఒక్కరు చెబుతున్నారు.ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రాజెక్టుగా చూపించాలని, రిజర్వాయర్లలో నీళ్ళు నింపకుండా ఈ ప్రభుత్వం నాటకాలు ఆడిందనీ పేర్కొన్నారు.కానీ కేసీఆర్ పర్యటన భయంతో నంది పంప్ హౌస్లో ఎల్లంపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోసి కరీంనగర్ కి నీళ్లు వదిలారని చెప్పారు. నిన్నటిదాకా కాళేశ్వరం ఫెయిల్ అయిందని చెప్పి కానీ ఇదే రోజు అదే బాహుబలి మోటార్ల తో కరీంనగర్ కి నీళ్ల అందిస్తున్నారని,కెసిఆర్ ఉన్నన్ని రోజులు నాగార్జునసాగర్ నుంచి మొదలుకొని, థాయిలాండ్, దాకా ప్రతి ఒక్కరికి సాగునీరు అందిందని తెలిపారు.



గత పది సంవత్సరాలలో ఏనాడు ఒక బోరు వెయ్యాల్సిన పరిస్థితి రాలేదు.కానీ గత నాలుగు నెలల్లో ఆరు బోర్లు వేసిన పరిస్థితి ఉందని రాంరెడ్డి చెప్పారు. ఇది ఈరోజు రైతాంగం పరిస్థితి దారుణంగా ఉంది, చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వల్ల కలిగినది ఈ దుస్థితనీ అన్నారు. వంద పది రోజులు అయినా,నీళ్లు అందించలేని అసమర్థ పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చింది.కేవలం కేసీఆర్ గారిని బద్నాం చేయాలన్న దుర్మార్గ పూరిత, చిల్లర తాపత్రయంతో లక్షల మంది రైతుల పంటలను ఎండబెట్టింది.ఎక్కడెక్కడ అయితే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి 25వేల రూపాయలు పంట నష్టం అందించాలి. ఇది మీరు తెచ్చిన కరువు... మీరు తెచ్చిన దుస్థితి.. కాబట్టి మీరు పరిహారం వెంటనే చెల్లించాలి.ఇప్పటివరకు ముఖ్యమంత్రి, కానీ ఒక్క మంత్రి కానీ రైతుల వద్దకి వెళ్లి పరామర్శించిన పాపాన పోలేదు. కానీ ప్రధాన ప్రతిపక్షంగా మేము, మా నాయకుడు కేసీఆర్ గారు తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా మూడు నాలుగు జిల్లాలు తిరిగి రైతులకు పరామర్శించి ధైర్యం చెబుతున్నారు. రైతాంగానికి ధైర్యం చెప్పే బాధ్యత ప్రభుత్వానికి లేదా ముఖ్యమంత్రి ఎక్కడున్నాడనీ విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన పొంకణాల పోతిరెడ్డి రేవంత్ రెడ్డి ఎక్కడ పోయింది, రుణమాఫీ , చేయనందుకు రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. రాష్ట్ర రైతాంగం పక్షాన మా పార్టీ కొట్లాడుతుంది ఇప్పటికే 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం రైతులు గుండె చెదురవద్దని, ధైర్యంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నరు.వెంటనే క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ని అందించాలి.రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైన ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఒత్తిడి తీసుకువస్తాం. ఉత్తంకుమార్ రెడ్డి సమస్యను పరిష్కరించకుండా ఉత్త మాటలు మాట్లాడుతున్నాడు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

లిపెన్ పహాడ్, ఏప్రిల్ 01 (జనం సాక్షి) : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వెటర్నరీ ఇన్చార్జి డాక్టర్ యర్రం శెట్టి కిరణ్ కుమార్ అన్నారు, మండల పరిధిలోని సోమవారం పెద్ద సీతారాం తండా, నారాయణగూడెం గ్రామాలలో జాతీయ గాలుకుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా 153 పశువులకు ఉచిత టీకాలను అందించినట్లు తెలిపారు, ఈ ఉచిత టీకాల పంపిణీని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి పశువుకు చెవి పోగు వేసి, ఆ సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడం వలన రానున్న ముందు రోజులలో రైతులకు ఎక్కువ సేవలు అందనున్నాయని సూచించారు, అదేవిధంగా ప్రతి రైతు తమ పశువులకు తప్పకుండా చెవి పోగులు వేయించుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, జుబైర్, గోపాలమిత్రలు సైదయ్య, సైదులు, వెంకన్న, నగేష్, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పోలీస్ స్టేషన్ కు పోలీస్ సైబర్ వారియర్

### - జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల నందు పోలీస్ సైబర్ వారియర్స్ పనిచేస్తున్నారు.వీరికి సోమవారం సైబర్ వారియర్ హెల్ప్ లైన్ నెంబర్లను, మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తన కార్యాలయం నందు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతికతో పాటుగా సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి సైబర్ నేరాలకు పాల్పడి ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నారని అన్నారు.వీరి నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సైబర్ మోసానికి గురైన వారు ఆన్ లైన్ ద్వారా, 1930 జాతీయ టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు నమోదు చేసుకున్నాక వాటి స్థితిగతులు తెలుసుకునేందుకు తిరిగి టోల్ ఫ్రీ 1930 కి ప్రయత్నం చేస్తున్నారని, దీని వల్ల ఫిర్యాదులు చేసుకునే వారికి ఆటంకం కలుగుతుందన్నారు.ఇది గుర్తించి ఫిర్యాదుదారులు వారి యొక్క సైబర్ నేరాల పిర్యాదులు, కేసుల యొక్క స్థితిగతులు తెలుసుకోవడానికి వీలుగా అన్ని పోలీసు స్టేషన్ ల పోలీస్ సైబర్ వారియర్స్ కు నూతన హెల్ప్ లైన్ నంబర్స్, మొబైల్ ఫోన్స్ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ వారు అందించిన వాటిని సిబ్బందికి అందించారు.ఫిర్యాదు నమోదు చేసుకున్నాక ఫిర్యాదుదారుడు తన యొక్క కేసు వివరాలు తెలుసుకోవడానికి వెంటనే సంబంధిత పోలీస్ సైబర్ వారియర్ సెల్ నంబర్ ను మెసేజ్ ద్వారా ఫిర్యాదుదారుని చరవాణికి పంపడం జరుగుతుందని అన్నారు.దీని ద్వారా సైబర్ ఫిర్యాదులు, కేసుల స్థితిగతులను నేరుగా పోలీస్ స్టేషన్ సైబర్ సెక్యూరిటీ సిబ్బంది ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ నందు పోలీస్ సైబర్ వారియర్ సిబ్బంది ఉన్నారని, సైబర్ ఫిర్యాదులు, కేసులపై ఫిర్యాదుదారులకు సమాచారం ఇవ్వడానికి ఈ సిబ్బంది కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు

### -జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 1 నుండి 30 వరకు నెల రోజుల పాటు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీస్ యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదనితెలిపారు.శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించాలని అన్నారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఇంటి పన్ను ముందస్తు చెల్లింపుపై 5 శాతం రాయితీ




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): 2024-25 ఆర్థిక సంవత్సరంకు గాను ఇంటిపన్నును ఏప్రిల్ 30 లోపు చెల్లించిన వారికీ పన్నుపై 5 శాతం మినహాయింపును రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని సూర్యాపేట మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ముందస్తుగా ఇంటి పన్ను చెల్లించి 5 శాతం రాయితీని పొంద వచ్చని తెలిపారు. సూర్యాపేట పట్టణ గృహ, వ్యా పార, వాణిజ్య సముదాయల యజమానులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. సంబంధిత బిల్ కలెక్టర్లకు లేదా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లలో పన్ను చెల్లించవచ్చని తెలిపారు.పన్ను చెల్లించిన వారు రశీదు తీసుకోవాలని అన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన - తహశీల్దార్

చిలుకూరు,ఏప్రిల్ 01(జనం సాక్షి): సోమవారం మండల కేంద్రంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో రబి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో రెమిడాల ధ్రువ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు దళారుల వద్ద మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎం దుర్గాప్రసాద్, అర్.ఐ సీతయ్య, సి.సి లు కె గురుమూర్తి, స్వరూప, తదితరులు, పాల్గొన్నారు.

